ఇది కద నిజం
సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక
మీ ప్రాంతంలో జరుగుతన్న అవినీతిని బయటపెట్టాలని ఉందా..
నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా..
సంచలన కథనాలకు కేరాఫ్‌గా నిలిచిన ఇది కద నిజం
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న
ఇది కద నిజం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలు, నియోజకవర్గాల
వారిగా విలేఖరులు కావలెను..
6300490170-9848983329
Www.edikadanijam.com
Edikadanijam@gmail.com
No Monthly Targets
* terms and conditions apply

Registered No : APTEL/25/A0818

# ఇది కద నిజం

సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక

ఇది కద నిజం
సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక
మీ ప్రాంతంలో జరుగుతన్న అవినీతిని బయటపెట్టాలని ఉందా..
నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా..
సంచలన కథనాలకు కేరాఫ్‌గా నిలిచిన ఇది కద నిజం
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న
ఇది కద నిజం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలు, నియోజకవర్గాల
వారిగా విలేఖరులు కావలెను..
6300490170-9848983329
Www.edikadanijam.com
Edikadanijam@gmail.com
No Monthly Targets
* terms and conditions apply

ఆదివారం 05-07-2026 | పేజీలు : 4 | వెల : 2/- | సంపుటి :2 | సంచిక :18 | www.edikadanijam.com | ఎడిటర్ : బాలరాజ్ గౌడ్

# టీఆర్ఎస్ పేరుపై లీగల్ ఫైట్




ఈసీకి కవిత కౌంటర్

కొత్త పేరు వద్దన్న కవిత

టీఆర్ఎస్ పేరే కావాలని పట్టుదల

పార్టీ పేరుపై కోర్టు బాట

ఈసీ లేఖతో రాజకీయ కలకలం

పేరుపై తగ్గేదేలే అంటున్న కవిత

టీఆర్ఎస్ పేరుపై లీగల్ ఫైట్

పార్టీ పేరే ఇప్పుడు హాట్ టాపిక్

మిగతాది 2 లో....

**న్యూస్ డెస్క్, 04 జూలై (ఇది కద నిజం);** తెలంగాణ రాజకీయాల్లో కల్వకుంట్ల కవిత కొత్త పార్టీ అంశంలో ట్విస్టుల మీద ట్విస్టులు నమోదు అవుతున్నాయి. 'తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్)' పేరుతో ప్రజల్లోకి వెళ్తోన్న కవితకు కేంద్ర ఎన్నికల సంఘం తాజాగా బిగ్ షాక్ ఇచ్చింది. తన పార్టీ పేరును 'తెలంగాణ రక్షణ సేన' (టీఆర్ఎస్) గా నామకరణం చేస్తూ రిజిస్ట్రేషన్ కోసం కవిత ఈసీకి దరఖాస్తు చేసుకోగా ఈ పేరుపై సుమారు వెయ్యికి పైగా అభ్యంతరాలు వచ్చాయని అందువల్ల మూడు ప్రత్యామ్నాయ పేర్లను తమకు సర్పించాలని ఈసీ తాజాగా కవితకు లేఖ రాసింది. ప్రత్యామ్నాయ పేర్లు 15 రోజుల్లోగా తమకు పంపకపోతే పార్టీ నమోదు దరఖాస్తును ఎలాంటి తదుపరి సమాచారం ఇవ్వకుండా మూసివేస్తామని హెచ్చరించింది. ఈ మేరకు జూన్ 23న కవితకు సీఈసీ పోస్టు ద్వారా లేఖను పంపించినట్లు సమాచారం. మిగతాది 2 లో..

# 'మిడ్జిల్ నుంచి మీ గుండెల్లో రేవంతన్న దాకా..'

20 ఏళ్ల ప్రజా జీవితానికి మైలురాయి

భావోద్వేగ ట్వీట్‌తో రేవంత్

మిడ్జిల్ నుంచి సీఎం వరకు ప్రయాణం

తోడున్న వారందరికీ కృతజ్ఞతలు

పునర్నిర్మాణ శ్రామికుడిగా ముందుకు

'రేవంతన్న'గా ప్రజల గుండెల్లో స్థానం


2 లో

**న్యూస్ డెస్క్, 04 జూలై (ఇది కద నిజం);** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి తన రాజకీయ జీవితంలో 20 వసంతాలు పూర్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా తన రెండు దశాబ్దాల ప్రజా జీవితాన్ని నెమరువేసుకుంటూ శనివారం సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా ఆయన ఒక ఆసక్తికరమైన, భావోద్వేగ భరితమైన పోస్ట్ చేశారు. తన ప్రయాణంలో అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

# కల్తీ మాఫియాపై ఉక్కుపాదం

100 రోజుల్లో 185 కేసులు

121 టన్నుల కల్తీ ఆహారం సీజ్

పీడీ యాక్ట్ తప్పదన్న సజ్జనార్

ఆహార కల్తీపై కఠిన హెచ్చరిక

ఫిర్యాదులకు ప్రత్యేక హెల్ప్‌లైన్


2 లో

**న్యూస్ డెస్క్, 04 జూలై (ఇది కద నిజం);** ఆహార కల్తీపై హైదరాబాద్ ఫుడ్ అడల్టరేషన్ సర్వైలెన్స్ టీమ్ ఉక్కుపాదం మోపుతోంది. మార్చి 19వ తేదీన ఏర్పాటైన హెచ్-ఫాస్ట్ టీమ్.. జీహెచ్ఎంసీ, ఫుడ్ సేఫ్టీ, వెటర్నరీ విభాగాల అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తోంది. ఈ క్రమంలోనే 100 రోజుల్లో నగరవ్యాప్తంగా వివిధ జోన్ల పరిధిలో మొత్తం 185 కేసులు నమోదు చేసింది. సుమారు 121.87 టన్నుల ప్రమాదకరమైన కల్తీ ఆహార పదార్థాలను స్వాధీనం చేసుకుంది. జోన్ల వారీగా పరిశీలిస్తే అత్యధికంగా రాజేంద్రనగర్ జోన్‌లో 55 కేసులు నమోదు కాగా, గోల్కొండ జోన్‌లో 44, సికింద్రాబాద్ జోన్‌లో 35, చార్మినార్ జోన్‌లో 21, శంషాబాద్ జోన్‌లో 13, జూబ్లీహిల్స్ జోన్‌లో 12, ఖైరతాబాద్ జోన్‌లో 5 కేసులు నమోదయ్యాయి.

# లై డిటెక్టర్ టెస్టుకు నిరాకరించిన సియా, చేతన్


2 లో

పోలీసుల విజ్ఞప్తికి కోర్టు తిరస్కారం

14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ

యరవాడ జైలుకు నిందితుల తరలింపు

కేతన్ హత్యకేసులో దర్యాప్తు కొనసాగింపు

# ఉల్లి రైతులకు కేంద్రం గుడ్ న్యూస్



2 లో

క్వింటాల్‌పై 13% ధర పెంపు

రూ. 2,125కు కొనుగోలు ధర

ఈ సీజన్‌లో ఐదోసారి పెంపు

నాఫెడ్, ఎన్‌సీసీఎఫ్ ద్వారా కొనుగోలు

రైతులకు గిట్టుబాటు ధర లక్ష్యం

# ముంబైలో రెడ్ అలర్ట్

## స్కూళ్లు, కాలేజీలు మూసివేత


2 లో


భారీ వర్షాలపై అప్రమత్తం

అత్యవసరమైతేనే బయటకు రావాలి

బీఎంసీ కీలక హెచ్చరిక

లోకల్ రైళ్లు యథావిధిగా సేవలు

# పాక్‌కు భారత్ గట్టి హెచ్చరిక


2 లో

ఉగ్రవాదం ఆపితేనే ఒప్పందం

సింధు జలాలపై వైఖరి మారదు

పాక్ బెదిరింపులకు కౌంటర్

అణు వ్యాఖ్యలతో బిలవల్ వివాదం

ఐడబ్ల్యూటీపై భారత్ స్పష్టత

**న్యూస్ డెస్క్, 04 జూలై (ఇది కద నిజం);** సింధు జలాల ఒప్పందం (ఐడబ్ల్యూటీ)పై పాకిస్థాన్ బెదిరింపులకు భారత్ దిమ్మదిరిగే కౌంటర్ ఇచ్చింది. పొరుగు దేశం సీమాంతర ఉగ్రవాదానికి మద్దతు ఇవ్వడం ఆపే వరకు ఒప్పందాన్ని నిలిపివేయాలన్న తమ నిర్ణయంలో ఎటువంటి మార్పు ఉండబోదని భారత్ స్పష్టం చేసింది. గతేడాది ఏప్రిల్ 22 న జమ్మూ కశ్మీర్‌లోని పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా సింధు జలాల ఒప్పందాన్ని భారత్ నిలిపివేసింది. సరిహద్దు నదులను పంచుకునే దేశాలకు భారత్ నిర్ణయం ప్రమాదకరమైన ఉదాహరణ అని అంతర్జాతీయ సమాజం ముందు దాయాది అసత్యాలు ప్రచారం చేస్తోంది. పాక్ ఆరోపణలపై విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (ఎంఈఏ) శుక్రవారం స్పందించింది. సరిహద్దు ఉగ్రవాదానికి మద్దతు ఇవ్వడం పాక్ ఆపే వరకు ఏమీ మారదని గుర్తు చేసింది. "సింధూ జలాల ఒప్పందంపై (ఐడబ్ల్యూటీ) భారత్ వైఖరి స్థిరంగా ఉంది. సీమాంతర ఉగ్రవాదానికి పాకిస్థాన్ నిరంతర మద్దతుకు ప్రతిస్పందనగా ఈ ఒప్పందం నిలిపివేశాం.. సరిహద్దు ఉగ్రవాదానికి పాకిస్థాన్ తన మద్దతును విరమించుకోవాలి" అని విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ విలేకరులతో అన్నారు.

# ఆ 23 మందిని టెర్రరిస్టులుగా ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం


2 లో

# మమతకు బిగ్ షాక్

## హ్యాండ్ ఇచ్చిన "రైట్ హ్యాండ్"

టీఎంసీ కీలక నేత రాజీనామా

'రైట్ హ్యాండ్' చంద్రిమా గుడ్‌బై

సంస్థాగత పదవులన్నింటికీ రాజీనామా

టీఎంసీలో సంక్షోభం మరింత ముదిరింది

మమతకు వరుస ఎదురుదెబ్బలు


2 లో

# 'సీమలో సీన్ మారింది'

## ఫ్యాక్షన్ రాజకీయాలపై సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు


2 లో

# తెలంగాణ నిరుద్యోగులకు గుడ్‌న్యూస్

5 వేల పోలీసు పోస్టులకు గ్రీన్‌సిగ్నల్

నిరుద్యోగులకు ప్రభుత్వం శుభవార్త

త్వరలో పోలీసు నోటిఫికేషన్

టీఎస్ఎల్‌పీఆర్‌బీతో నియామకాలు

ఎస్సై, కానిస్టేబుల్ పోస్టుల భర్తీ

రిక్రూట్‌మెంట్ ప్రక్రియకు వేగం

2 లో

# టీఆర్ఎస్ పేరుపై లీగల్ ఫైట్

మొదటి పేజీ తరువాయి

న్యాయపోరాటం చేస్తాం: కవిత




ఈసీ నుంచి వచ్చిన 2 అభ్యంతరాలకు కల్వకుంట్ల కవిత స్పందిస్తూ సమాధానం ఇచ్చారు. అయితే ఈసీ కోరినట్లు ప్రత్యామ్నాయంగా కొత్త పేర్లు ఇచ్చే ప్రసక్తే లేదని ఈ విషయంలో న్యాయపోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు కవిత తెలిపారు. అయితే బీఆర్ఎస్ ను విభేదించిన కవిత సొంత పార్టీని స్థాపించి అధికారంలోకి రావడమే లక్ష్యంగా పావులు కదుపుతున్న వేళ పార్టీ విషయంలో ఎదురవుతున్న చిక్కులు కవిత రాజకీయ భవిష్యత్‌పై చర్చకు దారి తీస్తోంది. నిజానికి గత ఫిబ్రవరిలో తెలంగాణ ప్రజా జాగృతి, తెలంగాణ జాగృతి, తెలంగాణ రక్షణ సేన, తెలంగాణ రాష్ట్ర జాగృతి, తెలంగాణ ప్రజా శక్తి అనే ఐదు పేర్లను సూచిస్తూ కవిత సీఈసీకి లేఖ రాశారు. ఈ క్రమంలో ఏప్రిల్ 25న మునీరాబాద్ లో జరిగిన పార్టీ ఆవిర్భావ సభలో తమ పార్టీ పేరు తెలంగాణ రాష్ట్ర సేన(టీఆర్ఎస్) అని కవిత అనౌన్స్ చేశారు. జెండాను సైతం ఆవిష్కరించారు.

మూడు రోజులకే పేరు మార్పు:

ఆ తర్వాత మూడు రోజులకు ఏప్రిల్ 28న కవిత కొత్త పార్టీ పేరును 'తెలంగాణ రక్షణ సేన'గా ప్రాథమికంగా గుర్తిస్తూ నెల రోజుల్లోగా అభ్యంతరాలు కోరుతూ పత్రికల్లో నోటిఫికేషన్ ఇవ్వాలని ఈసీ ఆదేశించింది. అయితే కేవలం మూడు రోజుల వ్యవధిలోనే తెలంగాణ రాష్ట్ర సేన పార్టీ కాస్త తెలంగాణ రక్షణ సేనగా మారడం పెద్ద ఎత్తున చర్చగా మారింది. అయితే తెలంగాణ రక్షణ సేన పేరుతోనే కవిత పోరాటాలు చేస్తున్న క్రమంలో తాజాగా ఈసీ అభ్యంతరాలు వ్యక్తం చేయడం ప్రత్యామ్నాయ పేర్లు ఎంపిక చేసుకోవాలని సూచించడంతో ఈ పరిణామాలు కవిత పొలిటికల్ కెరీర్‌పై ఎలాంటి ప్రభావం చూపబోతున్నాయనేది ఆసక్తిగా మారింది.

# 'మిడ్జిల్ నుంచి మీ గుండెల్లో రేవంతన్న దాకా..'

మొదటి పేజీ తరువాయి



మధుర జ్ఞాపకం.. ఈ

ప్రజా జీవితం

'లక్షల అక్షరాలతో రాసినా... కోట్ల పదాలను కూర్చి చెప్పినా.. తరగని మధుర జ్ఞాపకం ఈ రెండు దశాబ్దాల ప్రజా జీవితం' అని సీఎం రేవంత్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు. నాడు మిడ్జిల్‌లో సాధారణ 'రేవంత్ రెడ్డి'గా మొదలైన తన రాజకీయ ప్రయాణం, నేడు తెలంగాణ ప్రజలందరి గుండెల్లో 'రేవంతన్న'గా నిలిచే వరకు సాగడం తన జీవితంలో ఒక ప్రత్యేక అధ్యాయమని ఆయన అభివర్ణించారు.

పోరాటంలో తోడుగా నిలిచిన వారికి కృతజ్ఞతలు

ఈ ఇరవై ఏళ్ల సుదీర్ఘ ప్రయాణంలో ఎన్నో ఒడిదుడుకులు, సవాళ్లు ఎదురయ్యాయని పరోక్షంగా ప్రస్తావించిన ఆయన.. ప్రతి సందర్భంలో, ప్రతి సంఘటనలో, ప్రతి సంఘర్షణలో ప్రజల కోసం తాను చేసిన ప్రతి పోరాటంలో తనతో నిలిచిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. తనతో కలిసి నడిచిన ఆత్మీయులు, మిత్రులు, శ్రేయోభిలాషులు మరియు రాజకీయ కార్యకర్తలకు ఈ సందర్భంగా హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

తెలంగాణ పునర్నిర్మాణ శ్రామికుడిగా ముందుకెళ్తా..

గత 20 ఏళ్లుగా చూపించిన అదే స్ఫూర్తితో భవిష్యత్తులోనూ ముందుకు సాగుతానని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజలకు మరింత సేవ చేయాలన్న ఆర్తితో, వారి ఆశీర్వాద బలంతో భవిష్యత్తులో 'తెలంగాణ పునర్నిర్మాణ శ్రామికుడిగా', ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే సేవకుడిగా పని చేస్తానని హామీ ఇచ్చారు. అన్నింటికీ మించి అందరి 'రేవంతన్న'గా ప్రజల హృదయాల్లో తన స్థానాన్ని మరింత సుస్థిరం చేసుకుంటానని ఆయన తన ట్వీట్‌లో పేర్కొన్నారు. ఈ మేరకు అప్పటి ఫోటోలను తన సోషల్ మీడియా ఖాతాలో షేర్ చేశారు.

# పాక్‌కు భారత్ గట్టి హెచ్చరిక

మొదటి పేజీ తరువాయి

తీవ్రవాదానికి స్వర్గధామంగా పేరొందిన పాకిస్థాన్.. ఐడబ్ల్యూటీ విషయంలో స్వయంకృత అపరాధం వల్ల అత్యంత నిరాశాజనకమైన స్థితికి చేరుకుంటోందని, అయితే దానిని అంగీకరించడానికి ఇష్టపడటం లేదని వ్యూహాత్మక నిపుణులు అంటున్నారు. అల్-ఖైదా చీఫ్ ఒసామా బిన్ లాడెన్ సహా కీలక ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించిన ఈ దేశం.. భారత్‌లో ముఖ్యంగా జమ్మూ కశ్మీర్‌లో దాడులకు తమ భూభాగాన్ని ఉపయోగించుకోవడానికి ఉగ్రవాదులను అనుమతిస్తూనే ఉంది.


ఐడబ్ల్యూటీ విషయంలో అంతర్జాతీయ మద్దతు కూడగట్టేందుకు పాకిస్థాన్ చేస్తున్న ప్రయత్నంలో భాగంగా.. ఆ దేశ ఉప ప్రధాని ఇషాక్ దార్ ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ.. సింధు జలాలను తాత్కాలికంగా నిలిపివేయాలన్న భారత నిర్ణయాన్ని తమ దేశం తిరస్కరిస్తోందని అన్నారు. అయినప్పటికీ ఆ ఒప్పందం చెల్లుబాటయ్యేలా అమల్లో ఉందని వ్యాఖ్యానించారు.

సింధు నది నీళ్లు ఆపితే.. అణ్వాయుధాలు వేస్తాం.. పాక్ నేత కవ్వింపులు

అదే కార్యక్రమంలో సింధు జలాల ఒప్పందం (ఐడబ్ల్యూటీ) గురించి , పాక్ మాజీ మంత్రి బిలవల్ భుట్టో జర్దారీ మాట్లాడుతూ 'అణు ప్రత్యామ్నాయం' అనే వ్యాఖ్యలను చేశారు. "పాకిస్తాన్ అణు బాంబులు కేవలం ఉత్సవాల కోసం కాదు. సింధు జలాల ఒప్పందాన్ని పునరుద్ధరించడానికి చేసే అన్ని ప్రయత్నాలు విఫలమైతే, పాకిస్తాన్ తప్పనిసరిగా అణు ప్రత్యామ్నాయాన్ని అన్వేషించాలి" అని బెదిరింపులకు పాల్పడ్డారు.

గత సంవత్సరం కూడా ఈ ఒప్పందం నిలిపివేసిన తర్వాత "సార్వభౌమ దేశంగా తన హక్కులను వినియోగించుకోవడంలో భారతదేశం తీసుకున్న చర్యల చట్టబద్ధతను పరిశీలించే అధికారం ఏ మధ్యవర్తిత్వ న్యాయస్థానానికీ, మరీ ముఖ్యంగా చట్ట దృష్టిలో ఉనికి లేని, చట్టవిరుద్ధంగా ఏర్పాటు చేసిన మధ్యవర్తిత్వ సంస్థకు అసలే లేదు" అని విదేశాంగ మంత్రిత్వ శాఖ జూన్ 2025లో పేర్కొంది.

# ముంబైలో రెడ్ అలర్ట్.. స్కూళ్లు, కాలేజీలు మూసివేత



**న్యూస్ డెస్క్, 04 జూలై (ఇది కద నిజం);** ముంబైలో గత కొన్ని రోజులుగా వర్షాలు కురుస్తున్న విషయం తెలిసిందే. దీంతో భారతీయ వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఈ నేపథ్యంలో ముంబై మున్సిపాల్టీ సెలవులు ప్రకటించింది. అన్ని స్కూళ్లు, కాలేజీలకు సెలవులు ఇచ్చేసింది. విద్యార్థుల సేఫ్టీ నేపథ్యంలో సెలవు ఇస్తున్నట్లు బృహన్‌ముంబై మున్సిపల్ కార్పొరేషన్ పేర్కొన్నది. నగరం అంతా భారీ వానలు ఉన్న నేపథ్యంలో ప్రజలు అవసరం అయితే తప్ప బయటకు రావొద్దు అని బీఎంసీ హెచ్చరించింది. ముంబై నగరానికి రెడ్ అలర్ట్ జారీ చేయగా, కొన్ని సమీప ప్రదేశాల్లో అక్కడక్కడ భారీ వర్షం పడే అవకాశాలు ఉన్నాయి. గత వారం నుంచి ముంబైలో విస్తృతంగా వర్షాలు పడుతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో వంద మిల్లీమీటర్ల వర్షం నమోదు అయ్యింది. పబ్లిక్ ట్రాన్స్‌పోర్టు సేవలు యధావిధిగా నడుస్తున్నాయి. సబర్బన్ లోకల్ రైళ్లు కూడా నడుస్తున్నట్లు అధికారులు చెప్పారు.

# ఆహారం కల్తీ చేస్తే పీడీ యాక్ట్ పెడతాం

మొదటి పేజీ తరువాయి

నిత్యం వాడే కల్తీ అల్లం వెల్లుల్లి పేస్ట్‌కు సంబంధించి 27 కేసుల్లో ఏకంగా 27,024.7 కేజీల నకిలీ నిల్వలను పోలీసులు పట్టుకున్నారు. కృత్రిమ రసాయనాలతో పండ్లను మగ్గబెట్టే 16 ముఠాల గుట్టురట్టు చేసి 25,845 కేజీల పండ్లను సీజ్ చేశారు. చికెన్ వ్యర్థాల విక్రయాలకు సంబంధించిన 6 కేసుల్లో ఏకంగా 60 టన్నుల కంటే ఎక్కువ చికెన్‌ను స్వాధీనం చేసుకోవడం గమనార్హం. వీటితో పాటు 3 కేసుల్లో 9,260 కేజీల నిల్వ పచ్చళ్లు, 4 కేసుల్లో 4,030 కేజీల కల్తీ కోవా, 7 కేసుల్లో 3,897 కేజీల నకిలీ టీ పొడి, సుమారు 15 టన్నుల నాణ్యత లేని చికెన్/మాంసం (12 కేసులు), 3,260 కేజీల కల్తీ క్రీమ్, 530 కేజీల కల్తీ నెయ్యి (1 కేసు), సుమారు 2,706 కేజీల నాణ్యత లేని డ్రై ఫ్రూట్స్/ఖర్జూరం (2 కేసులు), 2,500 కేజీల కల్తీ పెరుగు (1 కేసు), 1,514 కేజీల కల్తీ పనీర్ (5 కేసులు), ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో 120 కేజీల నాణ్యత లేని ఫ్రైడ్ చికెన్ (2 కేసులు) స్వాధీనం చేసుకున్నారు. ఐస్ క్రీములు, బిస్కెట్లు, ఆర్‌ఓ వాటర్ ప్లాంట్లు, జంక్ ఫుడ్స్ వంటి ఇతర విభాగాల్లో 34 కేసులు నమోదయ్యాయి.

మరో 247 కేసులు జీహెచ్‌ఎంసీ ఫుడ్ సేఫ్టీ విభాగానికి బదిలీ


పోలీసు చర్యలతో పాటు జీహెచ్‌ఎంసీ ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్స్(ఎఫ్ఎస్ఓ)లకు తదుపరి చర్యల నిమిత్తం 247 కేసులు అప్పగించారు. ఇందులో అత్యధికంగా పనీర్ అవుట్‌లెట్లపై 70 కేసులు, ప్రజల నుంచి నేరుగా వచ్చిన ఫిర్యాదులపై 90 కేసులు నమోదు చేశారు. అలాగే సమోసా తయారీ కేంద్రాలపై 11, వాటర్ ప్యాకింగ్ ప్లాంట్లపై 9, మసాలాలు/స్పైసెస్ పై 7, బేకరీలు, ఫాస్ట్ ఫుడ్ కేంద్రాలపై చెరో 6 కేసులు, జెప్టోపై 5, హాస్టళ్లు, మాంసం దుకాణాలపై చెరో 4 కేసులు, ఐస్ తయారీ కేంద్రాలపై 3, చికెన్ వేస్ట్/సీ ఫుడ్‌పై 3 కేసులు దాఖలయ్యాయి.

పీడీ యాక్ట్ ప్రయోగించడానికి కూడా వెనుకాడం: సజ్జనార్

సమాజం ఎదుర్కొంటున్న అతిపెద్ద సవాలు ఆహార కల్తీ అని హైదరాబాద్ సీపీ సజ్జనార్ తెలిపారు. ప్రజల కిడ్నీలను పాడుచేస్తూ, క్యాన్సర్, గుండె జబ్బుల వంటి తీవ్రమైన వ్యాధులను పంచుతూ సామాన్యుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది ప్రజల ఆరోగ్యంతో, అమాయకుల ప్రాణాలతో ఆడుకునే ఒక ఘోరమైన హత్యాయత్నం అని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేస్తూ వారి ప్రాణాలు హరించే కల్తీ మాఫియాపై పీడీ యాక్ట్ ప్రయోగించడానికి కూడా వెనుకాడబోమని హెచ్చరించారు.

ఆహార కల్తీ మహమ్మారిని అరికట్టడంలో పౌరుల భాగస్వామ్యం అత్యంత కీలకమని సజ్జనార్ పిలుపునిచ్చారు. పరిసరాల్లో ఎక్కడైనా ఆహార పదార్థాల కల్తీ జరుగుతున్నట్లు అనుమానం వచ్చినా, లేదా అపరిశుభ్ర వాతావరణంలో ఆహారం తయారు చేస్తున్నట్లు తెలిసినా ఏమాత్రం సంకోచించకుండా వెంటనే డయల్ 100కి గానీ, హెచ్-ఫాస్ట్ నంబర్ 8712661212కు వాట్సాప్ లేదా ఫోన్ ద్వారా సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. సురక్షిత, ఆరోగ్యవంతమైన హైదరాబాద్ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు.

# లై డిటెక్టర్ టెస్టుకు నిరాకరించిన సియా, చేతన్



న్యూస్ డెస్క్, 04 జూలై (ఇది కద నిజం); మహారాష్ట్రలోని పుణెలో సంచలనం సృష్టించిన యువ రియల్ ఎస్టేట్ వ్యాపారి కేతన్ అగర్వాల్ హత్య కేసు దర్యాప్తులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో మరిన్ని ఆధారాలు, నిజాలను రాబట్టేందుకు నిందితులకు పాలీగ్రాఫ్ పరీక్షలు నిర్వహించేందుకు అనుమతినివ్వాలని పోలీసులు స్థానిక న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. అయితే, ఇందుకు నిందితులు నిరాకరించడంతో కోర్టు పోలీసుల అభ్యర్థనను తోసిపుచ్చింది. పోలీసుల దరఖాస్తుపై స్పందించిన న్యాయస్థానం.. మొదట నిందితులకు నోటీసులు జారీ చేసింది. అయితే, ఈ పరీక్షకు తాము సిద్ధంగా లేమని ప్రధాన నిందితులు సియా, చేతన్ కోర్టుకు స్పష్టం చేశారు.

నిందితుల సమాధానాన్ని పరిగణనలోకి తీసుకున్న న్యాయస్థానం.. వారి సమ్మతి, అనుమతి లేకుండా ఎలాంటి లై డిటెక్టర్ పరీక్షలు నిర్వహించవద్దని పోలీసులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. నిందితులు స్వచ్ఛందంగా ముందుకు వస్తే తప్ప, ఇటువంటి పరీక్షలకు చట్టబద్ధంగా అనుమతించలేమని కోర్టు పేర్కొంది. ఇదిలావుండగా, ఈ కేసులో నిందితులు సియా, చేతన్‌లకు కోర్టు 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధించింది. దీంతో పోలీసులు వారిని కఠిన భద్రత నడుమ పుణెలోని ప్రముఖ యరవాడ సెంట్రల్ జైల్‌కు తరలించారు. కేతన్ అగర్వాల్ హత్య వెనుక ఉన్న అసలు కారణాలు, దీని వెనుక ఇంకా ఎవరైనా ఉన్నారా అనే కోణంలో పోలీసులు లోతుగా దర్యాప్తు జరుపుతున్నారు.

# ఉల్లి రైతులకు కేంద్రం గుడ్ న్యూస్.. క్వింటాల్‌పై 13% ధర పెంపు




**న్యూస్ డెస్క్, 04 జూలై (ఇది కద నిజం);** ధర తక్కువగా ఉండటంతో కష్టాల్లో ఉన్న దేశవ్యాప్త ఉన్న ఉల్లి రైతులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్తను అందించింది. మార్కెట్‌లో ఉల్లి ధరల స్థిరీకరణ, రైతులకు గిట్టుబాటు ధర కల్పించడమే లక్ష్యంగా, కేంద్ర బఫర్ స్టాక్ సేకరణ కోసం ఉల్లి కొనుగోలు ధరను ఏకంగా 13 శాతం పెంచుతూ శనివారం కీలక నిర్ణయం తీసుకుంది. తాజా సవరణతో ఉల్లి కనీస కొనుగోలు ధర ఇప్పుడు క్వింటాల్‌కు రూ. 2,125 కు చేరింది.

ఈ సీజన్‌లో ఇది ఐదో సారి పెంపు..

గతంలో కేంద్ర ప్రభుత్వం క్వింటాల్ ఉల్లికి రూ. 1,875 మద్దతు ధరగా చెల్లించేది. ప్రస్తుత మార్కెట్ పరిస్థితులు, రైతుల పెట్టుబడి వ్యయాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ ధరకు అదనంగా రూ. 250 పెంచారు. ఈ ప్రస్తుత మార్కెటింగ్ సీజన్‌లో కేంద్ర ప్రభుత్వం ఉల్లి కొనుగోలు ధరలను పెంచడం ఇది ఐదో సారి కావడం గమనార్హం. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలైన నాఫెడ్, ఎన్‌సీసీఎఫ్ ద్వారా రైతుల నుంచి నేరుగా ఈ పెంచిన ధరలకే బఫర్ స్టాక్ సేకరించనున్నారు. కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల బహిరంగ మార్కెట్‌లో మధ్యవర్తుల దోపిడీ తగ్గి, ఉల్లి రైతులకు భారీగా ఆర్థిక ప్రయోజనం చేకూరనుంది.

# మమతకు బిగ్ షాక్...హ్యాండ్ ఇచ్చిన "రైట్ హ్యాండ్"



**న్యూస్ డెస్క్, 04 జూలై (ఇది కద నిజం);** పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయం తర్వాత తృణమూల్ కాంగ్రెస్(టీఎంసీ) సంక్షోభం తీవ్రమైంది. మమతా బెనర్జీకి వరసగా షాక్‌లు తగులుతున్నాయి. ఇప్పటికే పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు ఆమెను ధిక్కరించి తిరుగుబాటు వర్గంగా మారారు. ఇప్పుడు మమతా వెంట కొంత మంది నేతలు మాత్రమే ఉన్నారు. ఈ నేపథ్యంలో మరో ఎదురుదెబ్బ తగిలింది. టీఎంసీ పార్టీకి "రైట్ హ్యాండ్"గా పరిగణించబడే చంద్రమా భట్టాచార్య పార్టీలోని అన్ని సంస్థాగత పదవులకు రాజీనామా చేశారు. చంద్రమా నిష్క్రమణను టీఎంసీకి అతిపెద్ద ఎదురుదెబ్బగా చెబుతున్నారు.

టీఎంసీ రాష్ట్ర అధ్యక్షురాలిగా ఉన్న చంద్రమా భట్టాచార్య తన నిర్ణయాన్ని పార్టీ అధినేత్రి మమతా బెనర్జీకి ఒక లేఖలో తెలియజేసినట్లు సమాచారం. సంస్థాగత పదవుల నుంచే కాకుండా, పార్టీకి చెందిన అన్ని పదవులకు రాజీనామా చేస్తున్నట్లు లేఖలో పేర్కొన్నారు. చంద్రమా మమతా బెనర్జీకి అత్యంత సన్నిహితురాలిగా ఉన్నారు. టీఎంసీలో ఉన్న ప్రధాన నేతల్లో ఒకరు. పార్టీలో, ప్రభుత్వంలో ఆమెకు గట్టి పట్టు ఉండేది. ప్రస్తుతం, ఈమె కూడా రాజీనామా చేయడంతో టీఎంసీ సంక్షోభం మరింత తీవ్రమైంది.

# ఆ 23 మందిని టెర్రరిస్టులుగా ప్రక్కటించిన కేంద్ర ప్రభుత్వం




**న్యూస్ డెస్క్, 04 జూలై (ఇది కద నిజం);** దేశ సరిహద్దుల్లో ఉగ్రవాద కార్యకలాపాలకు పాల్పడుతున్న ఉగ్రవాద శక్తులపై కేంద్ర ప్రభుత్వం మరోసారి ఉక్కుపాదం మోపింది. పాకిస్థాన్ కేంద్రంగా భారత్‌పై కుట్రలు పన్నుతున్న జైషే మహమ్మద్, లష్కరే తయ్యిబా మరియు వాటి అనుబంధ సంస్థలకు చెందిన 23 మంది కీలక ఆపరేటివ్స్‌ను కేంద్రం 'ఉగ్రవాదులు'గా ప్రకటించింది. ఈ మేరకు కఠినమైన చట్టవిరుద్ధ కార్యకలాపాల నిరోధక చట్టం కింద వారిని ఉగ్రవాదులుగా పరిగణిస్తూ కేంద్ర హోంమంత్రిత్వ శాఖ శనివారం అధికారిక నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ 23 మంది ఆపరేటివ్స్ జమ్మూకశ్మీర్‌లో శాంతిభద్రతలకు విఘాతం కలిగించడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు హోంమంత్రిత్వ శాఖ వెల్లడించింది.

లోయలో భారీ ఉగ్రదాడులకు వ్యూహాలు రచించడం, అంతర్జాతీయ సరిహద్దుల గుండా డ్రోన్లను ఉపయోగించి అత్యాధునిక ఆయుధాలు, మందుగుండు సామగ్రిని సరఫరా చేయడం, భారత్‌లోకి ఉగ్రవాదుల చొరబాట్లకు సహకరించడం వంటి దేశద్రోహ చర్యల్లో వీరికి ప్రత్యక్ష ప్రమేయం ఉందని కేంద్రం పేర్కొంది. దీనితో పాటు, సోషల్ మీడియా వేదికగా స్థానిక యువతను బ్రెయిన్‌వాష్ చేస్తూ టెర్రర్ రిక్రూట్‌మెంట్ చేపట్టడం, డిజిటల్ ఛానళ్ల ద్వారా ఉగ్ర నిధులు సమీకరించడంలోనూ వీరు కీలక పాత్ర పోషిస్తున్నట్లు నిఘా వర్గాల దర్యాప్తులో తేలింది.

# 'సీమలో సీన్ మారింది'

## ఫ్యాక్షన్ రాజకీయాలపై సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు



**న్యూస్ డెస్క్, 04 జూలై (ఇది కద నిజం);** అమరావతిని మనం కోరుకుంటుంటే, వాటికన్ లాంటి మావిగన్ కావాలని గొడ్డలి పార్టీ అంటోందని సీఎం చంద్రబాబు అన్నారు. గొడ్డలి పార్టీ అని మనం అనడం కాదు.. తమది గొడ్డలి పార్టీనే అని వాళ్లు ఒప్పుకుంటున్నారని విమర్శించారు. తాజాగా చిత్తూరులో ఆయన ప్రసంగిస్తూ.. ప్రజల విషయంలో తాను సౌమ్యుడినేనని.. కానీ సంఘ విద్రోహ శక్తుల విషయంలో కఠినంగా వ్యవహరిస్తానన్నారు. సీమ ఫ్యాక్షనిజంపై తీసే సినిమాలకు కాలం చెల్లిందని.. ఇప్పుడు సీమలో సీన్ మారిందని చెప్పారు. మరో రెండేళ్లలో తన రాజకీయ జీవితం 50 ఏళ్లకు చేరుతుందని తెలిపారు. రౌడీలు రాజకీయాల్లోకి వచ్చినందు వల్లే వివేకా హత్య జరిగిందన్నారు. కోడి కత్తి డ్రామా ఆడి తనని బాధ్యుడిని చేసేందుకు ప్రయత్నించారని చెప్పారు. రౌడీలు అధికారంలోకి వచ్చినందు వల్లే మాస్క్ అడిగిన డాక్టరును చనిపోయేలా చేశారన్నారు. డ్రైవరును కారు డిక్కిలో పెట్టి డోర్ డెలివరి చేశారని గుర్తు చేశారు. రాజధానిపై రోజుకో మాట మాట్లాడుతున్నారని.. కేంద్రం చట్టం చేసిన తర్వాత రాజధానిని మార్చడం కుదరదని స్పష్టం చేశారు.

పరిశ్రమల్లో మంచి ఉద్యోగాలు పొందాలంటే నైపుణ్య శిక్షణ కీలకమని..జొన్నగిరిలో గోల్డ్ ఫీల్డ్స్ ప్రారంభించామని సీఎం చంద్రబాబు తెలిపారు. "కుప్పంలో కూడా బంగారు గనులు ఉన్నాయని చెబుతున్నారు. వాటిని అందుబాటులోకి తెచ్చేలా కార్యాచరణ చేపడతాం. గత ప్రభుత్వం ప్రజల భూములను కబ్జా చేసేందుకు ప్రయత్నించింది. వివాదాల్లో ఉన్న భూములను పరిష్కరిస్తున్నాం. శెట్టిపల్లి, వట్టిచెరుకూరు భూములకు మోక్షం కల్పించాం. టీటీడీ నిధులతో రూ. 34 కోట్లతో కుప్పంలోని దేవాలయాలను అభివృద్ధి చేస్తాం. కుప్పంపై గత ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరించింది. కుప్పానికి నీళ్లు తెచ్చామని సినిమా సెట్టింగులు పెట్టి డ్రామాలాడారు. కుప్పానికి వచ్చిన వాళ్లు కొత్త అనుభూతి చెందేలా ఎలిఫెంట్ సఫారీ, రాక్ క్లైంబింగ్, ట్రెక్కింగ్ వంటి వాటిని అభివృద్ధి చేస్తున్నాం. కుప్పం అభివృద్ధికి సుర్బానా జురాంగ్, ఐఐటీ కాన్పూర్ వంటి వాటితో మాస్టర్ ప్లాన్ సిద్ధం చేస్తున్నాం." అని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

# తెలంగాణ నిరుద్యోగులకు గుడ్‌న్యూస్

## 5,000 పోలీసు పోస్టుల భర్తీకి ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్!




**న్యూస్ డెస్క్, 04 జూలై (ఇది కద నిజం);** తెలంగాణలో పోలీసు ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగ యువతకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. రాష్ట్ర పోలీసు శాఖలో వివిధ కేటగిరీలలో ఖాళీగా ఉన్న 5,000 పోస్టులను భర్తీ చేయడానికి ప్రభుత్వం అధికారికంగా అనుమతి ఇచ్చింది. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం.. పోలీసు శాఖలో ఉన్న ఖాళీలను సమీక్షించిన అనంతరం శాఖ అవసరాలు, సిబ్బంది కొరత, ఆర్థిక భారం వంటి అంశాలను పరిశీలించి ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ నియామకాలను తెలంగాణ స్టేట్ లెవల్ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు (టీఎస్ఎల్‌పీఆర్‌బీ) ద్వారా నిర్వహించాలని ప్రభుత్వం స్పష్టం చేసింది.

ఈ నియామక ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని ప్రభుత్వం టీఎస్ఎల్‌పీఆర్‌బీని ఆదేశించింది. స్థానిక కేడర్‌ల వారీగా ఖాళీలు, రోస్టర్ పాయింట్లు, విద్యార్హతలు, రిజర్వేషన్లకు సంబంధించిన పూర్తి వివరాలను హోం శాఖ, డీజీపీ కార్యాలయం రిక్రూట్‌మెంట్ బోర్డుకు వెంటనే అందజేయాలని సూచించింది. అన్ని వివరాలు అందిన వెంటనే టీఎస్ఎల్‌పీఆర్‌బీ అధికారిక నోటిఫికేషన్ విడుదల చేసి.. నియామక షెడ్యూల్‌ను ప్రకటించనుంది. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా పోలీసు ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న వేలాది మంది అభ్యర్థులకు త్వరలోనే దరఖాస్తు చేసుకునే అవకాశం లభించనుంది.

ఈ భారీ నియామక ప్రక్రియతో తెలంగాణ పోలీసు శాఖలో సిబ్బంది కొరత కొంత మేర తీరనుండగా.. రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగావకాశాలు లభించనున్నాయి. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం పోలీసు నియామకాల కోసం ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న అభ్యర్థుల్లో కొత్త ఆశలను నింపింది. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఇది నాలుగో నోటిఫికేషన్. 2015 చివరలో 9281 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ కాగా.. 2018లో 1217 మంది ఎస్సై పోస్టులు, 16285 మంది కానిస్టేబుళ్ల పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ అయింది. 2022లో 554 ఎస్సై పోస్టులతో పాటు 15644 కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ వచ్చింది. తాజాగా 5 వేల పోస్టుల భర్తీకి ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది.

5 వేల పోస్టుల భర్తీ ఇలా: సబ్-ఇన్‌స్పెక్టర్ (సివిల్) - 148 పోస్టులు
సబ్-ఇన్‌స్పెక్టర్ (ఏఆర్) - 14 పోస్టులు
రిజర్వ్ సబ్-ఇన్‌స్పెక్టర్ (టీజీఎస్‌పీ)- 12 పోస్టులు
సబ్-ఇన్‌స్పెక్టర్ (ఎస్ఏఆర్ సీపీఎల్)- 5 పోస్టులు
అసిస్టెంట్ సబ్-ఇన్‌స్పెక్టర్ (ఎఫ్‌పీబీ)- 3 పోస్టులు
పోలీస్ కానిస్టేబుల్ (సివిల్)- 3,697 పోస్టులు
పోలీస్ కానిస్టేబుల్ (ఏఆర్) - 1,052 పోస్టులు
పోలీస్ కానిస్టేబుల్ (ఎస్ఏఆర్ సీపీఎల్)- 24 పోస్టులు
పోలీస్ కానిస్టేబుల్ (డ్రైవర్) - 20 పోస్టులు
పోలీస్ కానిస్టేబుల్ (మెకానిక్) - 25 పోస్టులు

# విధుల పట్ల అలసత్వం వహిస్తే సహించేది లేదు

**సీఎస్ వీడియో కాన్ఫరెన్స్‌కు పలువురు అధికారుల గైర్హాజరు**

**అధికారులపై కలెక్టర్ రాహుల్ శర్మ తీవ్ర ఆగ్రహం**

**తక్షణమే షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఆదేశం**

భూపాలపల్లి, (ఇది కద నిజం);



ప్రభుత్వ విధుల్లో నిర్లక్ష్యం వహిస్తూ, ముందస్తు సమాచారం ఉన్నప్పటికీ వీడియో కాన్ఫరెన్స్‌కు గైర్హాజరైన పలువురు జిల్లా స్థాయి అధికారులపై జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నిబంధనలను ఉల్లంఘించిన సదరు అధికారులకు తక్షణమే షోకాజ్ (వివరణ కోరుతూ) నోటీసులు జారీ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) సంజయ్ జాజు రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులతో ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలపై ఉన్నత స్థాయి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ అత్యంత ప్రాధాన్యత కలిగిన సమావేశానికి ఆయా శాఖల సమగ్ర సమాచారంతో హాజరు కావాలని జిల్లా అధికారులందరికీ ముందస్తుగానే స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అయినప్పటికీ, కొన్ని శాఖల అధికారులు ఈ సమావేశానికి రాకపోవడంపై కలెక్టర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ.. ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమాలు, ఉన్నతాధికారుల సమీక్షా సమావేశాల పట్ల అధికారుల అలసత్వాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని కఠినంగా హెచ్చరించారు. విధుల పట్ల బాధ్యతారాహిత్యంగా వ్యవహరించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు.

# తక్షణమే ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి - సీపీఐ కార్యదర్శి కొన్నె లక్ష్మయ్య

ఇది కద నిజం, కుక్కునూరు: మండలంలో ఆధార్ కేంద్రం లేకపోవడంతో ప్రజలు, రైతులు ,విద్యార్థులు పడరాని పాట్లు పడుతున్నారని, కాబట్టి తక్షణమే దానిని ఏర్పాటు చేయాలని కుక్కునూరు మండల సీపీఐ కార్యదర్శి కొన్నె లక్ష్మయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు అయన సహాయ కార్యదర్శి కురాకుల బాబూరావుతో కలిసి స్థానిక ఎమ్మార్వో చలపతిరావుకు వినతిపత్రం అందజేశారు. అనంతరం కొన్నె లక్ష్మయ్య మాట్లాడుతూ.. విద్యార్థుల ఆధార్, పాఠశాల రికార్డుల్లో, జనన ధృవీకరణ పత్రాల్లో ఇంటి పేర్లు, పేర్లు, చిరునామా ఒకేలా కచ్చితంగా సరిచేసేందుకు ఆధార్ కేంద్రం లేకపోవడంతో తల్లికి వందనం పథకం వర్తింపుపై పలు అనుమానాలు నెలకొని ఎంతో మంది ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. కాగా, మారుమూల ఏజెన్సీ కావడంతో వ్యవసాయంపై ఆధారపడిన రైతులకు అవసరమైన ఎరువులు తీసుకోవాలన్నా మొబైల్ నెంబరు, ఆధార్ కార్డుకు అనుసంధానం లేక సుమారు ఐదారు వందల రూపాయలు ప్రయాణం ఖర్చుతో భద్రాచలం, అశ్వారావుపేట, జంగారెడ్డిగూడెం, సత్తుపల్లి వంటి ప్రాంతాలకు వెళ్లి సమస్యను పరిష్కరించుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందనిన్నారు. అధికారులు స్పందించి తక్షణమే ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఆయిన కోరారు.



# ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులకు ఇదే సువర్ణావకాశం

ఇది కద నిజం,మేడ్చల్: భారత ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా, శనివారం బూత్ నెం. 527 పరిధిలో ఓటర్లకు అవసరమైన వివిధ ఫారమ్‌ల పంపిణీ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. బీజేపీ శక్తి కేంద్రం ఇంచార్జ్ వేముల రమేష్ నాయకత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి నల్ల జై శంకర్ గౌడ్, జిల్లా కౌన్సిల్ మెంబర్ పులి బలరాం, బూత్ లెవల్ ఏజెంట్ శ్రీమతి భాగ్యలక్ష్మి, మరియు బీజేపీ సీనియర్ నాయకుడు మనీష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రతి అర్హులైన పౌరుడు ఓటరు జాబితాలో తన పేరు నమోదై ఉండేలా చూసుకోవడం ప్రాథమిక ప్రజాస్వామ్య బాధ్యత అని గుర్తుచేశారు. ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం.. కొత్త ఓటర్ల నమోదు, పేర్ల సవరణ, చిరునామా మార్పు లేదా ఇతర మార్పుల కోసం కేటాయించిన ఫారమ్‌లను సక్రమంగా నింపి, సంబంధిత పత్రాలతో కలిపి గడువులోగా బూత్ లెవల్ అధికారికి సమర్పించాలని వారు ఓటర్లను కోరారు. ఈ సదవకాశాన్ని బూత్ పరిధిలోని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



# లంపి స్కిన్ వైరస్ నివారణకు నల్లబెల్లిలో ఉచిత టీకాల శిబిరం

వర్ధన్నపేట, జులై 4 (ఇది కద నిజం);



వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం నల్లబెల్లి గ్రామంలో లంపి స్కిన్ వైరస్ నివారణకు పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక ఉచిత టీకాల శిబిరం నిర్వహించారు. గ్రామ రైతులు తమ పశువులను పశువైద్యశాలకు తీసుకువచ్చి టీకాలు వేయించగా, వైరస్ వ్యాప్తిని అరికట్టేందుకు ప్రతి పశువుకు ముందస్తు రక్షణగా టీకాలు అందించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ పశువులను పరిశుభ్రంగా ఉంచాలని, జ్వరం, చర్మంపై గడ్డలు వంటి లక్షణాలు కనిపించిన వెంటనే సమీప పశువైద్యశాలను సంప్రదించాలని సూచించారు. టీకాలు వేయించడంతో లంపి స్కిన్ వైరస్ బారిన పడే ప్రమాదం గణనీయంగా తగ్గుతుందని తెలిపారు. ఈ శిబిరంలో పశువైద్యాధికారులు జె.వివో వేణు, భాగ్యలక్ష్మి, జె.వివో ధనలక్ష్మి, ఎల్ఎస్ఏ విజయేందర్, కె. మొగిలి, సంపత్, గోపాలమిత్ర శోభన్, ఓఎస్డీ కుమార్, ఇతర సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు. ప్రభుత్వం సకాలంలో టీకాలు అందించడం వల్ల పశు సంపదను కాపాడుకునే అవకాశం కలిగిందని రైతులు హర్షం వ్యక్తం చేశారు.

# బల్క్ భూముల సర్వే నివేదికలను వెంటనే అందజేయాలి: జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**రెవెన్యూ అధికారులతో సమీక్ష.. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌లో 98 శాతం ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ పూర్తి**

భూపాలపల్లి (ఇది కద నిజం);

క్షేత్రస్థాయిలో సర్వే పూర్తయిన బల్క్ భూములకు సంబంధించిన పూర్తి నివేదికలను సిద్ధం చేసి తనకు తక్షణమే సమర్పించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. శనివారం ఐడీఓసీ కార్యాలయంలో బల్క్ భూములు, భూ సర్వే, సాదా బైనామాలు, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియలపై భూపాలపల్లి నియోజకవర్గ రెవెన్యూ అధికారులతో కలెక్టర్ ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సర్వే పూర్తయిన భూముల నివేదికలను తదుపరి తగిన చర్యల నిమిత్తం ప్రభుత్వానికి పంపించనున్నట్లు వెల్లడించారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న భూ సమస్యల పరిష్కారంలో రెవెన్యూ అధికారులు మరింత వేగంగా స్పందించి చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. జిల్లాలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో భాగంగా ఇప్పటివరకు ఇంటింటికీ 98 శాతం ఎన్యూమరేషన్ ఫారాలను విజయవంతంగా పంపిణీ చేయడం జరిగిందని కలెక్టర్ కలెక్టర్ రాహుల్ శర్మ వెల్లడించారు. అలాగే, దీనికి సంబంధించిన ఆన్‌లైన్ డేటా ఎంట్రీ ప్రక్రియ కూడా ఇప్పటికే 9 శాతం మేర పూర్తయిందని తెలిపారు. ఆన్‌లైన్ ప్రక్రియలో మిగిలిన భాగాన్ని కూడా అంతే వేగంతో, ఎలాంటి తప్పులు లేకుండా గడువులోగా పూర్తి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్ఓ) వసంత కుమారి, భూపాలపల్లి ఆర్డీఓ హరికృష్ణ, భూపాలపల్లి డివిజన్ పరిధిలోని ఆయా మండలాల తహసీల్దార్లు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# నిరుద్యోగ యువత నైపుణ్యాభివృద్ధిని సద్వినియోగం చేసుకోవాలి

**-ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**-ఉచిత డ్రోన్ టెక్నీషియన్ కోర్సు పూర్తి చేసిన 24 మందికి సర్టిఫికెట్లు పంపిణీ**




భూపాలపల్లి, జూలై 4 (ఇది కద నిజం);

ప్రభుత్వం కల్పిస్తున్న నైపుణ్యాభివృద్ధి అవకాశాలను సద్వినియోగం చేసుకుని నిరుద్యోగ యువత ఉపాధి సాధించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పిలుపునిచ్చారు. సింగరేణి సీఎస్ఆర్ నిధులతో స్థానిక యువత కోసం నిర్వహించిన ఉచిత డ్రోన్ టెక్నీషియన్ కోర్సు ముగింపు సందర్భంగా శనివారం సింగరేణి జీఎం కార్యాలయంలో నిర్వహించిన సర్టిఫికెట్ల ప్రదానోత్సవంలో ఆయన మాట్లాడారు. హైదరాబాద్‌లో రూ.50 వేల వరకు ఖర్చయ్యే ఈ కోర్సును భూపాలపల్లి యువతకు ఉచితంగా అందించడం సంతోషకరమని ఎమ్మెల్యే తెలిపారు. సింగరేణి, టాస్క్ భాగస్వామ్యంతో తొలి విడతలో 24 మంది యువతకు శిక్షణ పూర్తి చేసి సర్టిఫికెట్లు అందజేశామని చెప్పారు. గతంలో నిర్వహించిన జాబ్ మేళా ద్వారా 2,700 మందికి ఉపాధి కల్పించామని, త్వరలో మరో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. వ్యవసాయంలో డ్రోన్ల వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో శిక్షణ పొందిన వారికి ఉపాధి అవకాశాలు విస్తృతంగా లభిస్తాయని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ, యువతకు ఆధునిక సాంకేతిక రంగాల్లో శిక్షణ అందించి ఉపాధి అవకాశాలు కల్పించడమే జిల్లా యంత్రాంగం లక్ష్యమన్నారు. నాబార్డ్ ప్రాజెక్టు ఆలస్యమైన నేపథ్యంలో సింగరేణి సీఎస్ఆర్ నిధులతో రెండు వారాల ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. భవిష్యత్తులో వ్యవసాయ, పారిశ్రామిక రంగాల్లో డ్రోన్ల వినియోగం మరింత పెరగనున్నందున ఈ శిక్షణ పొందిన వారికి మంచి అవకాశాలు ఉంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బుర్రా కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, సింగరేణి జీఎం రాజేశ్వర రెడ్డి, వివిధ శాఖల అధికారులు, శిక్షణ పూర్తి చేసుకున్న యువతీయువకులు పాల్గొన్నారు.

# ఏఐటీయూసీ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలి: నాయకుల పిలుపు

భూపాలపల్లి/కొత్తపల్లి గోరి, (ఇది కద నిజం);



ఈ నెల 12న జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జరగనున్న ఏఐటీయూసీ 4వ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి క్యాతారాజు సతీష్, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి పైండ్ల శాంతికుమార్ పిలుపునిచ్చారు.
శనివారం కొత్తపల్లి గోరి మండల కేంద్రంలో హమాలీ, ఆటో, బిల్డింగ్ కార్మికులతో కలిసి మహాసభల కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ కార్పొరేట్ అనుకూల విధానాలు కార్మికుల హక్కులను దెబ్బతీస్తున్నాయని విమర్శించారు. కార్మికుల సమస్యల పరిష్కారం, హక్కుల పరిరక్షణ కోసం జిల్లాలోని కార్మికులు పెద్ద ఎత్తున మహాసభలకు హాజరుకావాలని కోరారు. కార్యక్రమంలో వివిధ కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# గుడిసె నివాసులకే ఇందిరమ్మ ఇళ్లలో మొదటి ప్రాధాన్యత

ఇది కద నిజం,పర్వతగిరి, జులై/04

పర్వతగిరి మండలంలో రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను చేపట్టినట్లు ఎంపీడీవో మాలోత్ శంకర్ నాయక్ తెలిపారు. శనివారం పర్వతగిరి గ్రామపంచాయతీలో పర్యటించిన ఆయన,లబ్ధిదారుల ఎంపికలో గుడిసెల్లో నివసిస్తున్న కుటుంబాలకు మొదటి ప్రాధాన్యత ఇస్తామని స్పష్టం చేశారు."గుడిసె నివాస లబ్ధిదారులను మొదట ఎంపిక చేస్తాం.ప్రభుత్వ నిబంధనల ప్రకారం జాబితా తయారు చేసి ప్రభుత్వానికి పంపిస్తాం"అని ఎంపీడీవో పేర్కొన్నారు.త్వరలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ప్రక్రియ చేపడతామని,అర్హులైన వారందరికీ న్యాయం జరుగుతుందని భరోసా ఇచ్చారు.ఐఈ పర్యటనలో పంచాయతీ కార్యదర్శి రఘు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# జులై 18న ప్రత్యేక లోక్ అదాలత్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి జె. జీవన్ కుమార్

**చెక్ బౌన్స్ కేసుల పరిష్కారానికి సువర్ణావకాశం**

**బ్యాంకు,చిట్‌ఫండ్ అధికారులతో సమీక్ష**

భూపాలపల్లి (ఇది కద నిజం);




ఎన్.ఐ. యాక్ట్ (నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్స్ చట్టం) కింద నమోదైన చెక్ బౌన్స్ వివాదాల సత్వర పరిష్కారం కోసం జులై 18వ తేదీన నిర్వహించనున్న ప్రత్యేక లోక్ అదాలత్‌ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్‌పర్సన్ జె. జీవన్ కుమార్ పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు.. జయశంకర్ భూపాలపల్లి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం కోర్టు ఆవరణలో బ్యాంకు అధికారులు,చిట్‌ఫండ్ కంపెనీల మేనేజర్లు,న్యాయవాదులతో ప్రత్యేక సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రధాన న్యాయమూర్తి జీవన్ కుమార్ మాట్లాడుతూ.. కోర్టుల్లో ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న చెక్ బౌన్స్ కేసులను ఇరువర్గాల అంగీకారంతో, సామరస్యపూర్వకంగా పరిష్కరించుకునేందుకు ఈ స్పెషల్ లోక్ అదాలత్ ఒక మంచి వేదికని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని వినియోగించుకుని జిల్లాలో పెద్ద ఎత్తున చెక్కు బౌన్స్ కేసుల పరిష్కారానికి చొరవ చూపాలని న్యాయవాదులకు, బ్యాంకు అధికారులకు, చిట్‌ఫండ్ కంపెనీల మేనేజర్లకు దిశానిర్దేశం చేశారు. లోక్ అదాలత్ ద్వారా కేసులను పరిష్కరించుకుంటే సమయంతో పాటు డబ్బు ఆదా అవుతుందని, ఇరుపక్షాలకు ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు జూనియర్ సివిల్ జడ్జి జి. అఖిల,గవర్నమెంట్ ప్లీడర్ (జీపీ) బోట్ల సుధాకర్,అడ్వకేట్స్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఏ.రాములు,ప్రముఖ న్యాయవాదులు ఎన్. విష్ణువర్ధన్, చిరంజీవి, మొయినుద్దీన్, వివిధ బ్యాంకులు, చిట్‌ఫండ్ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.




# సినిమా న్యూస్

## ‘బ్లాస్ట్’ దర్శకుడితో నాని?



నేచురల్ స్టార్ నాని ఎప్పుడూ స్టార్ దర్శకులతోనే సినిమాలు చేయాలనే ఆలోచనలో ఉండరు. మంచి కథ దొరికితే కొత్త లేదా చిన్న దర్శకులతోనూ పనిచేయడానికి ఆయన ఎప్పుడూ సిద్ధంగా ఉంటారు. తాజాగా నాని మరో క్రేజీ దర్శకుడితో సినిమా చేయనున్నారనే వార్త టాలీవుడ్ వర్గాల్లో గట్టిగా వినిపిస్తోంది. ఇటీవల యాక్షన్ కింగ్ అర్జున్ హీరోగా తెరకెక్కిన తమిళ చిత్రం ‘బ్లాస్ట్’ మంచి విజయాన్ని అందుకున్న సంగతి తెలిసిందే. ఈ సినిమాలో అభిరామి, ప్రీతి ముకుందన్ కీలక పాత్రలు పోషించగా, సుభాష్ కె. రాజ్ దర్శకత్వం వహించారు.

ఈ సినిమా విజయంతో దర్శకుడు సుభాష్‌కు మంచి గుర్తింపు లభించింది. తాజా సమాచారం ప్రకారం, నాని–సుభాష్ కె. రాజ్ కాంబినేషన్‌లో ఓ సినిమా తెరకెక్కే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే వీరిద్దరి మధ్య కథా చర్చలు పూర్తయ్యాయని, సుభాష్ చెప్పిన కథ నానికి నచ్చడంతో ఆయన గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు టాక్ వినిపిస్తోంది. అన్నీ అనుకున్నట్లుగా జరిగితే ఈ క్రేజీ కాంబినేషన్‌కు సంబంధించిన అధికారిక ప్రకటన త్వరలోనే వెలువడే అవకాశాలు ఉన్నాయని సమాచారం.




## ‘పెద్ది’ ఓటీటీ రిలీజ్ డేట్ ఫిక్స్

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ తాజాగా నటించిన ‘పెద్ది’ చిత్రం ప్రేక్షకులను ఆకట్టుకున్న విషయం తెలిసిందే. జూన్ 4న విడుదలైన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద రూ.300 కోట్లకు పైగా వసూళ్లు సాధించి మంచి విజయాన్ని అందుకుంది. థియేటర్లలో మంచి ఆదరణ పొందిన ఈ చిత్రం ఇప్పుడు ఓటీటీలో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది. తాజాగా దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన వెలువడింది. ఈ సినిమా డిజిటల్ హక్కులను నెట్‌ఫ్లిక్స్ సొంతం చేసుకోగా, జూలై 9 నుంచి తెలుగు, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో స్ట్రీమింగ్ చేయనున్నట్లు ప్రకటించింది. థియేటర్లలో విజయవంతమైన ఈ చిత్రం ఓటీటీ ప్రేక్షకులను ఏ స్థాయిలో ఆకట్టుకుంటుందో చూడాలి. ఈ చిత్రంలో జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటించగా, బుచ్చిబాబు సానా దర్శకత్వం వహించారు. జగపతి బాబు, శివరాజ్‌కుమార్ కీలక పాత్రల్లో కనిపించారు. ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ సంగీతం అందించగా, వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై ఈ చిత్రాన్ని నిర్మించారు.




## యూట్యూబ్‌లోకి ‘కన్నప్ప’

మంచు విష్ణు హీరోగా తెరకెక్కిన కన్నప్ప సినిమా నుంచి బిగ్ అప్డేట్ వచ్చింది. ఈ సినిమా తాజాగా యూట్యూబ్ లోకి వచ్చేసింది. యూట్యూబ్ లో సినిమా ప్రియులు ఉచితంగానే చూసేందుకు మేకర్స్ ఈ అవకాశాన్ని కల్పిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ మూవీ రిలీజ్ ఏడాది పూర్తయిన సందర్భంగా, మొన్న రీ–రిలీజ్ కూడా చేసిన సంగతి తెలిసిందే.

ఇక ఇప్పుడు ఉచితంగానే అందుబాటులోకి తీసుకురావడం గమనార్హం. ముఖేష్ కుమార్ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో మోహన్ బాబు, ప్రభాస్, కాజల్, అక్షయ్ కుమార్, మోహన్ లాల్ లాంటివాళ్లు కీలక పాత్రల్లో కనిపించారు. యూట్యూబ్ లోకి కన్నప్ప రావడంతో థియేటర్లలో మిస్ అయినవాళ్లు.. ఇప్పుడు తిలకించేందుకు ఆసక్తి చూపిస్తున్నారు.

## మైత్రి మూవీ మేకర్స్‌కు నెట్‌ఫ్లిక్స్ షాక్

రెబల్ స్టార్ ప్రభాస్ ప్రస్తుతం మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్‌లో రూపొందుతున్న ‘ఫౌజీ’ చిత్రంలో ప్రధాన పాత్రలో నటిస్తున్న విషయం తెలిసిందే. హను రాఘవపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాలో యంగ్ బ్యూటీ ఇమాన్వి హీరోయిన్‌గా నటిస్తోంది. ప్రస్తుతం ఈ చిత్రానికి సంబంధించిన ఓ షాకింగ్ వార్త సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అందుతున్న సమాచారం ప్రకారం ఈ సినిమా ఓటీటీ హక్కులను నెట్‌ఫ్లిక్స్ సంస్థ దక్కించుకున్నట్లు తెలుస్తోంది.

అలాగే, ఈ చిత్రాన్ని కచ్చితంగా ఈ ఏడాది డిసెంబర్‌లో విడుదల చేయాలని నిర్మాతలపై ఒత్తిడి తెస్తోందని, ఒకవేళ నిర్ణయించిన సమయానికి సినిమా విడుదల కాకపోతే ముందుగా ఒప్పుకున్న ఒప్పంద మొత్తంలో కొంత మేర కోత విధిస్తామని తెలిపినట్లు ప్రచారం జరుగుతోంది. ఇక ఈ సినిమా షూటింగ్ ప్రారంభమై ఇప్పటికే చాలా కాలమే అయింది. అయితే ఇప్పటివరకు ఫస్ట్ లుక్ పోస్టర్ మినహా పెద్దగా ఎలాంటి అప్డేట్లు విడుదల కాలేదు. మరోవైపు డిసెంబర్ కూడా దగ్గరపడుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో తక్కువ సమయంలోనే షూటింగ్‌తో పాటు పోస్ట్ ప్రొడక్షన్ పనులను పూర్తి చేసి సినిమాను విడుదల చేయగలరా లేదా అనే అంశం ఇండస్ట్రీలో ఆసక్తికర చర్చగా మారింది. ఏదేమైనా, ‘ఫౌజీ’ చిత్రంపై ప్రేక్షకుల్లో మాత్రం భారీ అంచనాలు నెలకొన్నాయి.



## నేషనల్ ఫిల్మ్ అవార్డ్స్ ప్రకటన వాయిదా!

భారతీయ చలనచిత్ర రంగంలో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన ‘72వ జాతీయ చలనచిత్ర పురస్కారాల’ ప్రకటన వాయిదా పడినట్టు సమాచారం. కేంద్ర ప్రభుత్వం ఈ అవార్డులను శనివారం ప్రకటించనుందని పెద్ద ఎత్తున వార్తలు వచ్చాయి. విజేతల జాబితా కోసం ఎదురు చూసిన ప్రేక్షకులు, సినీ పరిశ్రమ వర్గాలకు తీవ్ర నిరాశే ఎదురైంది. ముఖ్యంగా ఉత్తమ నటుడు, ఉత్తమ నటి, ఉత్తమ చిత్రం వంటి ప్రధాన పురస్కారాలు ఎవరికి దక్కుతాయనే అంశంపై సోషల్ మీడియాలో నెటిజన్లు జోరుగా చర్చించుకున్నారు. అయితే, నేషనల్ ఫిలిం అవార్డ్సును శనివారం ప్రకటించడం లేదని ప్రభుత్వ వర్గాలు తెలిపినట్టు జాతీయ మీడియా కథనాలు ప్రసారం చేస్తోంది. అవార్డుల ప్రకటనను వచ్చే వారానికి వాయిదా వేసినట్లు తెలుస్తోంది. పురస్కారాల ప్రకటన తేదీని త్వరలోనే అధికారికంగా వెల్లడిస్తారని మీడియా సమాచారం. జూరీ సభ్యుల తుది నిర్ణయం అనంతరం పూర్తి వివరాలతో కూడిన అధికారిక ప్రకటన వెలువడనుందని తెలుస్తోంది. అయితే ఈ వాయిదాకు గల కారణాలు మాత్రం తెలియరాలేదు.




## వెంకీ–కళ్యాణ్ రామ్ మలయాళ రీమేక్ కాదు



విక్టరీ వెంకటేష్, నందమూరి కళ్యాణ్ రామ్ కాంబినేషన్‌లో సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి తెరకెక్కిస్తున్న తాజా మల్టీస్టారర్ చిత్రంపై గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం సాగుతన్న సంగతి తెలిసిందే. పృథ్వీరాజ్ సుకుమారన్, బేసిల్ జోసెఫ్ నటించిన మలయాళ సూపర్ హిట్ కామెడీ చిత్రం ‘గురువాయూర్ అంబలనాడైల్’కు ఇది రీమేక్ అంటూ వార్తలు వస్తున్నాయి. అయితే ఈ రూమర్స్‌పై స్టార్ హీరోయిన్ కీర్తి సురేష్ స్పందించి గట్టి క్లారిటీ ఇచ్చారు. ఈ రూమర్లన్నీ ముమ్మాటికీ వాస్తవ దూరం అని తేల్చి చెబుతూ, ఇది ఏ సినిమాకూ రీమేక్ కాదని ఎక్స్ వేదికగా స్పష్టం చేశారు.

దర్శకుడు అనిల్ రావిపూడి తన సొంత శైలిలో రాసుకున్న పక్కా ఒరిజినల్ స్క్రిప్ట్‌తో, హిలేరియస్ ఎంటర్‌టైన్‌మెంట్ మరియు ఫ్యామిలీ ఎమోషన్స్‌తో ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి నిర్మిస్తూ, సురేష్ ప్రొడక్షన్స్ సమర్పిస్తున్న ఈ క్రేజీ ప్రాజెక్ట్‌లో వెంకటేష్ సరసన కీర్తి సురేష్ నటిస్తుండగా, కళ్యాణ్ రామ్ జోడీగా కృతి శెట్టి నటిస్తోంది. జాతీయ అవార్డు గ్రహీత జి.వి. ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రం ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది. 2027 సంక్రాంతి కానుకగా ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న ఈ సినిమా రీమేక్ కాదని, స్ట్రెయిట్ ఒరిజినల్ కథేనని కన్ఫర్మ్ కావడంతో అటు విక్టరీ వెంకటేష్, ఇటు నందమూరి కళ్యాణ్ రామ్ అభిమానులు ఫుల్ హ్యాపీగా ఉన్నారు.